# సూర్యాపేట రూపురేఖలు మార్చిన ఘనత మంత్రి జగదీశ్‌రెడ్డిదే

● మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత

సూర్యాపేట టౌన్, నవంబర్ 18 : 2014, 2018లో వేసిన ఓటుతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రియై ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి చేసి సూర్యాపేట రూపురేఖలు మార్చిన ఘనత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిదే అని ఆయన సతీమణి సునీత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 27, 29వ వార్డుల్లో గల తాళ్లగడ్డలో ఆమె ఇంటింటికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత పదేండ్లుగా ప్రశాంత వాతావరణంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవిస్తున్నారని..ఉద్యోగ, వ్యాపారాలు సజావుగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. మరింత అభివృద్ధికి మరోమారు కారు గుర్తుకు ఓటేసి మంత్రి జగదీశ్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సరివేళ్ల లక్ష్మీకాంతమ్మ, అనంతుల యాదగిరి, నాయకులు బైరు వెంకన్నగౌడ్, కక్కిరేణి నాగయ్యగౌడ్, పలస వెంకన్న, బైరు దుర్గయ్య, కక్కిరేణి సత్యనారాయణ, సారంగండ్ల మాణిక్యమ్మ పాల్గొన్నారు.



సూర్యాపేటలోని 27వ వార్డులో ఇంటింటికీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత

## మంత్రి జగదీశ్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలి..

బొడ్రాయిబజార్ : సూర్యాపేట అభివృద్ధి ప్రదాత, మంత్రి జగదీశ్‌రెడ్డిని ప్రజలు మరోమారు ఆదరించి వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ కోరారు. మంత్రి జగదీశ్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. 60 ఏండ్ల కాలంలో ప్రజలు ఎలాంటి కలలు కన్నారో ఆ కలలను తొమ్మిదిన్నరేండ్లలో సాకారం చేసిన ఘనత మంత్రి జగదీశ్‌రెడ్డిదే అని కొనియాడారు. కార్యక్రమంలో వార్డు నాయకులు గుండగాని నాగభూషణం, మద్దూరి కుమార్, బంటు చొక్కయ్య గౌడ్, నీలాల లక్ష్మయ్య, బొడ్డు దుర్గయ్య, దొంతుల ఉపేందర్, దంతాల సాయి ప్రణయ్, పందిరి సైదులు, అన్వర్, మచ్చ రాము, బాలెంల సాయికుమార్, గుంజ శ్రీను, కంకణాల సందీప్, బండమీది రజిత, మరియమ్మ, ఉప్పలమ్మ పాల్గొన్నారు.

## అభివృద్ధి నిరోధకులను ఓడించాలి..

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట అభివృద్ధికి అడ్డుపడే నాయకులను ఓడించాలని జడ్పీటీసీ జీడి భిక్షం ప్రజలను కోరారు. మండలంలోని ఎండ్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేసి మంత్రి జగదీశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట్ల సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.



సూర్యాపేటలోని ఒకటో వార్డులో ప్రచారం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి, సోదరి రేణుక, కుమారుడు వేమన్‌రెడ్డి



సూర్యాపేట రూరల్ : ఎండ్లపల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ భిక్షం



బొడ్రాయిబజార్ : 9వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్‌రావు

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస్‌రావు

సూర్యాపేట సిటీ, నవంబర్ 18 : సైబర్ మోసాలు, నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ సెల్ డీఎస్పీ శ్రీనివాస్‌రావు అన్నారు. ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని త్రివేణి కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. బ్యాంకింగ్ రంగానికి సంబంధించి నిత్యం ఎన్నో రకాల ఫోన్లు, మెసేజ్‌ల రూపంలో మోసం చేస్తున్నారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీ నంబర్లు, ఏటీఎం, డెబిట్‌కార్డుల పిన్ నంబర్లు, బ్యాంక్ అకౌంట్ వివరాల సమాచారాలు ఎవరితో పంచుకోవద్దన్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, ఇన్‌స్టా వంటి సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయొద్దని సూచించారు. మోసాలపై ఫిర్యాదుకు 1930 టోల్ ఫ్రీ నంబర్ లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌కు లాగిన్ అయి ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, పోలీస్ టెక్నికల్ సిబ్బంది మహేశ్, సైదులు పాల్గొన్నారు.



తిరుమలగిరి 12 వార్డులో వివిధ పార్టీలకు చెందిన నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఆ పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

● ఆ పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి

తిరుమలగిరి, నవంబర్ 18 : ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని భావించి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి తెలిపారు. శనివారం తిరుమలగిరి మున్సిపాలిటీలోని 12వ వార్డుకు చెందిన 30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. వారందరికీ గులాబీ కండువాలు కప్పి రఘునందన్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

బీబీనగర్, నవంబర్ 18 : మండలంలోని గూడూరు, జైనపల్లి, కొండమడుగు, మహదేవ్‌పూర్, పడమటిసోమారం, వెంకిర్యాలలో పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో వసతుల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.



గూడూరులో అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్‌కుమార్



నాగిరెడ్డిపల్లిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

## ప్రజలంతా బీఆర్ఎస్ వైపే..

భువనగిరికలెక్టరేట్, నవంబర్ 18 : ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని, గ్రామాల్లో ప్రజల నుంచి ఆదరణ పెరిగిందని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. శనివారం మండలంలోని నాగిరెడ్డిపల్లి, రామచంద్రాపురం, పెంచికల్‌పహాడ్, నందనం, తాజ్‌పూర్, అనంతారం, హన్మాపురం, బొల్లేపల్లి, సూరేపల్లి, కూనూరు, చందుపట్ల, కేసారం, బండసోమారం, వీరవెల్లి, ముత్తిరెడ్డిగూడెంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు.

# వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం హోం ఓటింగ్

● అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 18 : వయోవృద్ధులు, దివ్యాంగులకు ఈనెల 21, 22, 23న ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్స్, పోలీసు అధికారులకు హోమ్ ఓటింగ్ ఏర్పాటుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గం నుంచి 316 మంది, ఆలేరు నియోజకవర్గం నుంచి 309 మంది 12–డీ ఫాం ద్వారా హోమ్ ఓటింగ్ వేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం నియోజకవర్గానికి 4 టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక టీములో ప్రిసైడింగ్ ఆఫీసర్, మైక్రో అబ్జర్వర్, పోలీసు ఆఫీసర్ ఉంటారని, ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ సమయం ఉంటుందని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు హోమ్ ఓటింగ్ షెడ్యూలు వివరాలు పోటీ చేసే అభ్యర్థులకు తెలియపరుస్తారని, అదేవిధంగా ఓటర్లకు బూత్ లెవల్ అధికారుల ద్వారా ముందుగానే తెలియపరచాలని సూచించారు. ఓటరు ఇంట్లో లేకపోతే 23న రెండోసారి వస్తారని, అదే చివరి అవకాశమని తెలిపారు. కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్స్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పింగళ్‌రెడ్డి

## బీఆర్ఎస్‌లో చేరికలు

బీబీనగర్, నవంబర్ 18 : బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 50 మంది శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి పింగళ్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బీబీనగర్‌లో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.అక్బర్, పట్టణాధ్యక్షుడు నారగోని మహేశ్, పింగళ్ అన్న సేవాదళ్ అధ్యక్షుడు ఎండీ మోయిన్, యువజన విభాగం మండలాధ్యక్షుడు ఎలుగల నరేందర్ పాల్గొన్నారు.